| | |
|---|---|
| **Date:** 19.6.2021 | **Publication:** Andhra Prabha |
| **Page no.:** 7 | **Edition:** Hyderabad |
| **Headline:** Importance of Marine Insurance | |

# మెరైన్ ఇన్సూరెన్స్‌తో రక్షణ

- ఓడలు, విమానాల్లో సరుకుల తరలింపులకు వర్తింపు
- బజాజ్ అలియాన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రామలింగం

Bajaj Allianz General Insurance



**న్యూఢిల్లీ :** వాహనాల్లో సరుకులు తీసుకెళ్తున్న సమయంలో.. ఏదో రూపంలో నష్టం కలిగితే.. మెరైన్ ఇన్సూరెన్స్.. ఆర్థికంగా ఎంతో ఆదుకుంటుందని బజాజ్ అలియాన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రామలిం గం తెలిపారు. మెరైన్ ఇన్సూరె న్స్ అనేది ఓడలు, పెద్ద పడవలలో రవాణా చేసే కార్గోకు బీమా కల్పిస్తుందన్నారు. విమానాల ద్వారా రవాణా చేసే కార్గోతో పాటు సప్లైచైన్‌కు కూ డా ఇది వర్తిస్తుందని తెలిపారు. శతాబ్దాల తరబడి.. దిగుమతిదారులు, అమ్మకందారులు, లాజిస్టిక్ కంపెనీలు రవాణాతో ముడిపడి ఉన్న పలు ప్రమాదాలకు విరుద్ధంగా తమకు తాము సంరక్షించుకోవడానికి మెరైన్ ఇన్సూరెన్స్ దోహదం చేస్తుంది. ఈ-కామర్స్ కారణంగా సరి హద్దులు దాటి చేసే వ్యాపారం బాగా పెరిగింది. మెరైన పాలసీ ప్రొవైడర్లు.. భూకంపం, మెరుపులు లేదా అగ్ని పర్వతాలు బద్దలు అవ్వడం లాంటి ప్రకృతి వైపరీత్యాలకు విరుద్ధంగా వర్తింప జేస్తారు. రవాణా వాహనం పట్టాలు తప్పడం, లేదా తిరగబడటం, వేరే వాహనంతో ఢీకొట్టడం, వాహనంలోకి నదీ లేదా సరస్సు నీళ్లు ప్రవేశించడం లాంటి ప్రమాదాలకు మెరైన్ ఇన్సూరెన్స్ ద్వారా పరిహారం అందజేయబడుతుంది. మూడు రకాల మెరైన్ పాలసీలు ఉంటాయి. ఇన్‌స్టిట్యూట్ కార్గో క్లాజ్ (ఐసీసీ) ఏ, బీ, సీ. విదేశీ రవాణా విషయంలో ఇన్‌స్టిట్యూట్ ట్రాన్సిట్ క్లాజ్ (ఐటీసీ) ఏ, బీ, సీ. దేశీయ రవాణా కోసం ఐసీసీ, ఐటీసీ సీ అత్యంత ప్రాథమిక రక్షణ. దీని తరువాత ఐసీసీ, ఐటీసీ బీ.. ఇది కొద్దిగా విస్తృతమైన రక్షణను అందిస్తుంది. ఐసీసీ, ఐటీసీ ఏ అత్యంత భారీ నష్టాన్ని అందజేస్తుంది. దిగుమతిదారులు, ఎగుమతిదారులు, లాజిస్టిక్ కంపెనీలు, మధ్యవర్తులు, తయారీదారులు, కొనుగోలుదారులు, అమ్మకందారులకు ఈ మెరైన్ ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుంది. కార్గో బయలుదేరినప్పటి నుంచి గమ్యం చేరే వరకు ఈ ఇన్సూరెన్స్ రక్షణ కల్పిస్తుంది. సరుకు పంపిన వ్యక్తి, సరుకు అందుకునే వ్యక్తి మధ్య సంతకం చేయబడిన ఒప్పందం ప్రకారం.. విస్తృతమైన కవరేజ్‌తో ఉన్న విదేశీ వ్యాపార ఒప్పందాల్లో తరుచూ మెరైన్ ఇన్సూరెన్స్ తప్పనిసరి. దేశీయ వ్యాపారం లేదా బదిలీలకు కూడా వర్తిస్తుంది.